క్లుప్తంగా

మార్పు కోసం బీజేపీ పాదయాత్ర

భాగ్యనగర్‌కాలనీ: మార్పు కోసం బీజేపీ అనే నినాదంతో ప్రజా సమస్యలపై నిర్వహించే పాదయాత్ర డివిజన్ అధ్యక్షుడు నవీన్‌గౌడ్ అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్‌రావు పాదయాత్ర మంగళవారం చేపట్టారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని దుర్గా మైసమ్మ గుడి వద్ద నుంచి ఈ యాత్ర ప్రారంభించారు. రాంనరేష్ నగర్, హైదర్‌నగర్, నందమూరినగర్, బృందావన్ కాలనీ, నిజాంపేట్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆలీ తలాబ్ చెరువు మురికి గుంటగా మారిందని, నాలాను కబ్జా చేసి చిన్న మురుగు కాలువలుగా తయారు చేయడంతో చెరువు నుంచి వచ్చే వరద నీరు పూర్తిగా రోడ్లపై ప్రవహించి రోడ్లు అస్తవ్యస్తంగా మారాయన్నారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ వీరయ్యచారి, మాధవరెడ్డి, సునీల్‌రెడ్డి, సైదులు, శేషయ్య, రాజురెడ్డి, అంబదాసు, కృష్ణంరాజు, బద్రి బాలాజీ, బాలకృష్ణ, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరానికి 'చౌమాన్'

సాక్షి, సిటీబ్యూరో: థాయ్ వంటకాలకు ప్రసిద్ధి పొందిన 'చౌమాన్' రెస్టారెంట్ బ్రాండ్ మెట్రో నగరాల విస్తరణలో భాగంగా నగరానికి వచ్చింది. తమ తొలి డైన్ ఇన్‌ను కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసింది. దీనిని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాండ్ ప్రతినిధులు మాట్లాడుతూ... చైనీస్ థీమ్, ప్రత్యేక సంగీతం, అలంకరణల నేపథ్యంలో క్రిస్పీ ఫ్రైడ్ క్రాబ్ వోన్టన్స్, డబుల్ కుక్డ్ క్రిస్పీ చిల్లీ ఫిష్, ఆసియన్ గ్రీన్ ఫ్రైడ్ రైస్, సీఫుడ్ ఫ్రైడ్ రైస్, తదితర పేరొందిన చైనీస్, థాయ్ వంటకాలను అతిథులకు తాము వడ్డించనున్నట్టు వెల్లడించారు.

పేదల కోసమే వైద్య శిబిరాలు

● మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్

గచ్చిబౌలి: అధికారం ఉన్నా లేకున్నా ప్రజా సేవ చేస్తామని మాజీ ఎమ్మెల్యే, సందయ్య మెమో రియల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.భిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం అంజయ్యనగర్ కమ్యూనిటీహాల్‌లో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్‌తో కలిసి ఆయన ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయులు సాగర్, రాధాకృష్ణ, చంద్రశేఖర్ యాదవ్, చెన్నయ్య, సంతోష్, రేఖ, సరోజ రెడ్డి, మేరీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనాలను పరిశీలించిన సీపీ

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలో గంగారం చెరువు వద్ద ఉన్న కోనేరులో జరుగుతున్న వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని మంగళవారం రాత్రి సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా తీసుకున్న జాగ్రత్తలను మాదాపూర్ డీసీపీ సందీప్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మాదాపూర్ డీసీపీ సందీప్ రావు, అడిషనల్ డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి, మియాపూర్ ఏసీపీ నర్సింహారావు, సీఐ పాలవెల్లి, జీహెచ్‌ఎంసీ అధికారులు ఉన్నారు.

రూ.70 లక్షలతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే సీడీపీ ఫండ్స్ రూ.70 లక్షల ప్రత్యేక నిధులతో కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం చేపడుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని వేమన కాలనీ, శంకర్‌నగర్ ఫేజ్ 1, ఫేజ్ 2, న్యూ శంకర్‌నగర్ కాలనీలలో కమ్యూనిటీ హాళ్ళకు స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

నిత్యావసరాల పంపిణీ

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో మంగళవారం రిహాబిలేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిగ్రస్తులు, దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులకు నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాహెద్ షరీఫ్ బాబా, కోఆర్డినేటర్ వీరారెడ్డి, స్టేట్ లెప్రసీ అధ్యక్షుడు బి. రమేష్, పరశురాములు, పార్వతమ్మ, వెంకటమ్మ, మనెమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసరాలను అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు, ఎండీ గౌసుద్దీన్

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా.. దయుంచయ్యా దేవా..

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు

కూకట్‌పల్లి నియోజకవర్గంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం మండపాల్లోని గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు గణనాథులను దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. పలు మండపాల వద్ద లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. – కూకట్‌పల్లి


కూకటపల్లి సంగీత్‌నగర్ శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలోని వినాయక మండపం వద్ద దీపాల ఉత్సవంలో బీజేపీ సీనియర్ నాయకుడు అర్కనపల్లి సూర్యారావు, యంజాల పద్మయ్య


భరత్‌నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ హెచ్ఐజీ గ్రౌండ్‌లో వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్


అంజయ్యనగర్‌లో గణనాథున్ని దర్శించుకుంటున్న మార్కెట్ చైర్‌పర్సన్ హరికగౌడ్, మాజీ చైర్మన్ నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్‌రావు


అన్నం వడ్డిస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్ హరికగౌడ్


అన్నదాన కార్యక్రమంలో అన్నం వడ్డిస్తున్న బోయిన్‌పల్లి వ్యవసాయ కూరగాయల మార్కెట్ చైర్‌పర్సన్ హరిక గౌడ్ తదితరులు



అంజయ్యనగర్‌లోని శ్రీమణికంఠ ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నచిన్నారులు


ఆంజయ్యనగర్ గణేశ్ లడ్డూను రూ.1.71లక్షలకు దక్కించుకున్న మూత కోమరయ్య


మూసాపేట హెచ్‌పీ రోడ్డులో గణనాథుడిని దర్శించుకున్న తూము శ్రావణ్‌కుమార్


మారుతీనగర్‌లో గణపతి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శిరీష బాబూరావు


అల్లాపూర్‌లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీశ్‌రెడ్డి


శ్రీవాసవీ సొసైటీలో లడ్డూను దక్కించుకున్న సురేష్‌కుమార్ గుప్తా దంపతులు


రమ్యాగ్రౌండ్‌లో దాతలను సన్మానిస్తున్న మోహన్ కుమార్, కట్టా నర్సింగరావు

తాగునీటి సమస్య లేకుండా చేశాం


కేపీహెచ్‌బీ డివిజన్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్రలో భాగంగా మంగళవారం కేపీహెచ్‌బీ డివిజన్‌లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేపీహెచ్‌బీ కాలనీలో చిల్డ్రన్స్ పార్కులు, మహిళా పార్కులను ఏర్పాటు చేశామన్నారు. డివిజన్‌లో మంచినీటి సమస్య లేకుండా చేశామన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని అన్నారు. అందులో భాగంగానే కేపీహెచ్‌బీ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సమస్యతో పాటుగా మహిళల కోసం ప్రత్యేకమైన పార్కులు, చిన్న పిల్లల



కోసం చిల్డ్రన్స్ పార్కులను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అందించి బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలి

అల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండ ఖాజానగర్‌లో రూ.13లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని సుందరంగా తీర్చిదిద్దుకోవాలని కాలనీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు కాశీనాథ్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, కై సర్, ఎండీ సుల్తాన్, షకీల్ మున్నా, ఏఈ శ్రావణి, వర్కు ఇన్‌స్పెక్టర్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఖాజానగర్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఉద్యోగాలు కల్పించడమే టెక్ మహీంద్ర ఫౌండేషన్ లక్ష్యం


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నిరుద్యోగులు, సంస్థ నిర్వాహకులు

అల్విన్‌కాలనీ: నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే టెక్ మహీంద్రా ఫౌండేషన్ లక్ష్యమని సెంటర్ మేనేజర్ ఏఎస్ శ్రీనాథ్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్టలో టెక్ మహీంద్ర ఫౌండేషన్ సహకారంతో నియోకర్సర్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ, ఉద్యోగ కల్పన కోసం మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సురెన్స్ రంగాల్లో ఉపాధి శిక్షణ, ఉద్యోగ కల్పనకు నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

◆ ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ... నైపుణ్యం ఉన్న వారికి వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించి ఉద్యోగాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా నైపుణ్యం లేని వారికి శిక్షణ తరగతులు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకింగ్ రంగంపై అవగాహన, ఇన్సురెన్స్, స్పోకెన్ ఇంగ్లిష్ వంటి వాటిల్లో తర్ఫీదు ఇచ్చి ఉద్యోగం పొందేలా కృషి చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్‌నం .7799694242 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జేసీబోస్ నేషనల్ ఫెలోగా హెచ్‌సీయూ ప్రొ.జయానంద

రాయదుర్గం: జేసీబోస్ నేషనల్ ఫెలోగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎం జయానంద ఎంపికయ్యారు. హెచ్‌సీయూ లోని సెంటర్ ఫర్ ఎర్త్, ఓషన్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్సెస్ సీనియర్ ప్రొఫెసర్, హెడ్‌గా జయానంద పనిచేస్తున్నారు. సాలిడ్ ఎర్త్ సైన్సెస్‌లో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా జేసీబోస్ నేషనల్ ఫెలోషిప్ లభించింది. ఆయనను పలువురు ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ ప్రతినిధులు అభినందించారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

పటాన్‌చెరు టౌన్: డివిజన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని యాక్సిస్ బ్యాంక్ సమీపంలో జాతీయ రహదారి నుండి పాత మార్కెట్, చేపల మార్కెట్ ముందు వరకు రూ.40 లక్షల అంచనా వ్యయంతో నూతన సీసీ రోడ్డు మంజూరైన సందర్భంగా స్థల పరిశీలన చేశారు.

'కూకట్‌పల్లి' వ్యక్తికి టికెట్ ఇస్తేనే సహకరిస్తాం

● కూకట్‌పల్లి కాంగ్రెస్ ముఖ్య నేతల అల్టిమేటం ● ఇతరులకు టికెట్ ఇస్తే తిరగనివ్వమని హెచ్చరిక

కూకట్‌పల్లి: నియోజకవర్గంతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పరిచయం లేని వ్యక్తులు పార్టీ టికెట్ వచ్చిందని ప్రచారం చేస్తే.. కార్యకర్తలు వారి వీపు పగలగొట్టడానికైనా వెనుకాడరని కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.

◆ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తులు పోటీ చేస్తేనే కార్యకర్తలందరం సహకరిస్తామన్నారు. లేకుంటే తిరగబడడానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పార్టీ అధిష్టానం నుంచి అగ్ర నాయకులు వస్తే ఆహ్వానిస్తామన్నారు. అంతేకాని ఇతరులు పార్టీ నాయకుల పేర్లు చెప్పుకొని టికెట్ కోసం ప్రయత్నిస్తే తాము ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

◆ గత మూడుసార్లు తాము మోసపోయామని, ఈసారి అలాంటి పరిస్థితి వస్తే ఊరుకోమన్నారు. ఇప్పటికే 14 సంవత్సరాలుగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అధికార పార్టీ వారు తమ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నా భరిస్తున్నామని అన్నారు. పార్టీ గడ్డు కాలంలో ఉన్న సమయంలో అడ్రస్ లేని వారు, కార్యకర్తలకు అండగా లేని వారు ఈ రోజు తనకే టికెట్ అని చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. అటువంటి వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

◆ టీపీసీసీ అధ్యక్షుడు, అధిష్టానం, ఎన్నికల కమిటీ బాధ్యులు సమష్టిగా కూకట్‌పల్లి నియోజకవర్గానికి పారాషూట్ నేతలను పట్టుకొని రావొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం సుదీర్ఘ కాలం పని చేసిన నాయకులను అభ్యర్థిగా ప్రకటించి టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి.రాఘవేందర్, మేకల రమేష్, బి.సతీష్‌గౌడ్, టి.గణేష్, తూము సంతోష్‌కుమార్, బి.గోవింద్, ఎండీ అస్లాం సోఫి, ఎండీ మోయిజ్, బి.ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

బాలానగర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని మంగళవారం ఫతేనగర్, బాలానగర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు పండాల సతీష్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా వచ్చి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. బహుజన ఆత్మ గౌరవానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని అన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ తెలంగాణ ప్రభుత్వం వారిని గౌరవిస్తోందని చిట్యాల ఐలమ్మ పాఠ్యాంశాన్ని 5వ తరగతి తెలుగు వాచకంలో పొందుపరిచిందన్నారు. ఈ పాఠం రాబోయే తరాలకు స్ఫూర్తిని ఇస్తుందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ అధ్యక్షుడు కంచి భిక్షపతి, బాలకృష్ణ, శ్రీనివాస్, బాగయ్య, ఆనంద్, విజయ్, జగన్, రమేష్, సురేందర్ నాయుడు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి, బాలాజీనగర్‌లలో...

కూకట్‌పల్లిలోని ఈస్ట్ కమాన్, బాలాజీనగర్‌లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబూరావులు ఘనంగా నివాళులర్పించారు.

ఓల్డ్ బోయిన్‌పల్లి కల్యాణ్ టాకీస్ వద్ద..

ఓల్డ్‌బోయిన్‌పల్లి: తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత, తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కల్యాణ్ టాకీస్ దగ్గర ప్రేం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వాహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ ముదిరాజు సంఘం అధ్యక్షుడు పిట్ల రాజు, పులి నందన, గురుబాయి, రాజుగౌడ్, శ్రీశైలంచారి, నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు.


చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు పండాల సతీష్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి


కూకట్‌పల్లిలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి


బాలాజీనగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శిరీష



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు